# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 1 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5




రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

5

# ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31. ఆదివారం తెలుగువారి నూతన సంవత్సరం అయినటువంటి శ్రీ విశ్వావసు నామ ఉగాది సంవత్సరమును పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ మరియు టీజీవో సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు వేద పండితులు శ్రీ ఆంజనేయ శర్మ మరియు వారి శిష్య బృందం చే శ్రీ విశ్వావసు నామ నూతన ఉగాది వేడుకలు మరియు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా జరిగినది. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం లో రాష్టం మరియు కామారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయి అని చిన్న పాటి ఒడిదొడుకులు ఉన్న పాలనాపరమైన ముందు చూపుతో సమస్యలు తొలగుతాయి అని నతెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం

..మిగతా 2లో





# భక్తిశ్రద్ధలతో రంజాన్

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి మార్చి- 31 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్న పెద్దలు పరస్పరం అలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఈద్గాలలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షను చేయడం ప్రత్యేకతను చాటుతుందన్నారు. రంజాన్ పండు గను కుటుంబ సభ్యులతో ఆనందోత్సా హాల మధ్య జరుపుకోవాలని కోరారు. అనంతరం ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాస పథకం అమలుపై

# ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించండి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష పాల్గొన్న పరిశ్రమలు, ఐ.టీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీ.ఎస్ శాంతికుమారి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస పథకంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. ఈ పథకం కింద వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తద్వారా నిరుద్యోగ యువతకు వారు ఎంపిక చేసుకునే రంగాలలో స్వయం ఉపాధి పొందేందుకు ఆస్కారం కలుగుతుందని, నిరుద్యోగ సమస్యకు చాలావరకు పరిష్కార మార్గం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి పరిశ్రమలు, ఐ.టీ శాఖ మంత్రి డీ.శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్రంలోని సుమారు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల నిరుద్యోగ యువత స్వయం ఉపాధిని ఎంచుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం

..మిగతా 2లో



# ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి...

అందరికీ శుభాలను తీసుకురావాలని తెలుపుతూ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ,మహిళా పండితుల పంచగా శ్రవణం ప్రశంసిస్తూ, ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన టిఎన్జీవోస్ మరియు టీజీఓ సంఘాలను అభినందించారు. పండితులు శ్రీ ఆంజనేయ శర్మ మాట్లాడుతూ కలక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు జరుపుకోవటం ఆనందంగా ఉందని,మహిళా పండితులతో పంచగా శ్రవణం మొట్టమొదటి సారిగా మన కామారెడ్డి లో జరిగినది అని తెలియజేసారు. పంచాంగ శ్రవణం అనంతరం ఉగాది పచ్చడి వితరణ చేయడం జరిగినది.. ఇట్టి కార్యక్రమంలో.. జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి... జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్ మరియు సాయి రెడ్డి టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు.. సహాధ్యక్షులు ఎం చక్రధర్.. కోశాధికారి ఎం దేవరాజు.. ఉపాధ్యక్షులు లక్ష్మణ్.. జాయింట్ సెక్రెటరీ గణేష్ మరియు కార్యవర్గ సభ్యులు.మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కార్యవర్గ సమావేశము

**రామారెడ్డి మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా చైర్మన్ మహిపాల్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వివిధ మండలాల చైర్మన్ లను జనరల్ సెక్రటరీలను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం ఎన్ హెచ్ ఆర్ సి సమావేశంలో ఎన్ హెచ్ ఆర్ సి విధి విధానాలు తెలుపుతూ ప్రజా సమస్యలపై అధికారుల వద్దకు చేరే విధంగా చూడాలని దొడ్డి దారిలో పనిచేస్తున్న అధికారులను ప్రశ్నించే విదంగా ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు పనిచేయాలని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు సూచించారు. ఎన్ హెచ్ ఆర్ సి ని ప్రజల ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. గతంలో పనిచేయని మండల చైర్మన్ లను తీసి వేస్తూ వారి స్థానంలో నూతన చైర్మన్ లను నియమిస్తూ వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ వారికి నియక నియామక పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సందీప్, జనరల్ సెక్రెటరీ విజయభాస్కరరావు, నర్సింలు జాయింట్ సెక్రెటరీ రాజిరెడ్డి,కన్వీనర్ రవీందర్ రెడ్డి,మహిళా కన్వీనర్ తేజశ్రీ, మీడియా కన్వీనర్ నారాయణ, మండల చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకం అమలుపై

# ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించండి

మొదటి పేజీ తరువాయి...





రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ఈ పథకం ప్రాధాన్యతను గుర్తిస్తూ, అర్హులైన వారందరు నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. ఈ పథకం ప్రాధామ్యాల గురించి, లబ్దిదారులకు ప్రభుత్వపరంగా చేకూరే ప్రయోజనం గురించి నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ, వారు విరివిగా దరఖాస్తులు చేసుకునేలా తోడ్పాటును అందించాలని అన్నారు. దరఖాస్తులను స్వీకరించడం, వాటిని ఆన్లైన్లో నమోదు చేయడంతోనే సరిపెట్టుకోకుండా, అర్హులైన వారందరు ఎంపిక చేసుకున్న యూనిట్లు గ్రౌండింగ్ చేసుకునే విధంగా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ఇదివరకు స్వయం ఉపాధి పథకాల కింద వచ్చిన దరఖాస్తులలో మొక్కుబడిగా కేవలం 10 నుండి 15 శాతం వరకు మాత్రమే మంజూరీలు, యూనిట్ల గ్రౌండింగ్ జరిగిందని గుర్తు చేశారు. ఈసారి మాత్రం అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాసం కింద స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఈ పథకం కింద రాయితీ రూపంలోనే కనీసం రూ. 10 వేల కోట్లను వెచ్చించాలని ప్రభుత్వం సంకల్పించింది స్పష్టం చేశారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో ఈ పథకం గురించి అర్హులైన నిరుద్యోగ యువతకు విస్తృత అవగాహన కల్పిస్తూ, వారు దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ఈ పథకం అమలు తీరుపై నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్దిదారులకు ఆయా యూనిట్ల స్థాపన కోసం 50 వేల రూపాయల లోపు రుణానికి వంద శాతం రాయితీ, లక్ష రూపాయల లోపు రుణానికి 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు రుణానికి 70 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. రాయితీని మినహాయిస్తూ, మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల ద్వారా లోన్ల రూపంలో ఆర్థిక సహాయాన్ని కల్పిస్తామన్నారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్న మీదట, సంబంధిత పత్రాలన్నింటినీ వారివారి ప్రాంతాలలోని మున్సిపల్ కార్యాలయం లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రికా ప్రకటనలు విడుదల చేసి విస్తృత ప్రచారం కల్పించామని అన్నారు. ఈ పథకానికి దరఖాస్తులు చేసుకునే వారికి ఇబ్బంది కలుగకుండా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెంటదివెంట జారీ చేయాలని అన్ని మండలాల తహసీల్దార్లను ఆదేశించామన్నారు. అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ పథకం ప్రాధాన్యతను, అమలు తీరులో చేపట్టాల్సిన చర్యల గురించి మార్గనిర్దేశం చేస్తామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను నిశిత పరిశీలన జరిపి, అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేలా మున్సిపల్, మండల స్థాయిలలో సంబంధిత అధికారులతో కూడిన ఎంపిక కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల వివరాల గురించి కలెక్టర్ తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, డీబీసీడీఓ స్రవంతి, డీటీడబ్ల్యుఓ నాగూరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో కలక్టరేట్ ప్రాంగణం లో భారత ప్రభుత్వం యొక్క సేంద్రియ మరియు సహజ వ్యవసాయ ప్రాంతీయ కేంద్రం నాగపూర్ వారు ఉద్యాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం వారి సమన్వయంతో ఒక రోజు సేంద్రీయ మరియు సహజ వ్యవసాయం పైన రైతులకు శిక్షణ మరియు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిధిగా ఉద్యావ శాఖ మాజి సంచాలకులు వెంకటామి రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ కేంద్రం శాస్త్రవేత్త ప్రవీణ్, సేంద్రియ మరియు సహజ వ్యవసాయం వల్ల కలిగే లాభాలు ఆ పద్ధతిలో సాగు చేసే రైతుల కోసం భారత ప్రభుత్వ పథకాల గురించి వివరించారు అలగే సేంద్రియ పద్ధతి లో సాగు చేసే పంట నమోదు మరియు ధ్రువికరణ విధానం గురించి వివరించి దానికి కావాల్సిన వివిధ పత్రాల గురించి చెప్పారు . తరువాత ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు చక్రపాణి మాట్లుడుతూ %ఖీుతీఎవతీ ౹ాతీశీఏబఎవతీ ాతీస్త్రుఅఱఓఱశీఅ% మరియు %ఖీుతీఎవతీం ౹ాతీశీఏబఎవతీ జశీఎఙ్ఖుఅం% గురించి వాటి విశిష్టత మరియు దాని సాధక బాధకలు గురించి వివరించారు. అలాగే త్వరలో జిల్లా లోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ నియోజకవర్గ రైతులతో 'నిజామాబాద్ జిల్లా ఫార్మర్ ప్రొడ్యూసర్ అర్గనైజేషన్' ఏర్పాటు చేసి రైతులకి మార్కెట్ డైరెక్ట్ లింకేజి విధానంలో పంట అమ్మెలాగా %ఖీూ% ద్వారా ఏర్పాటు చేస్తామని చెప్పారు. %ఖీూ% డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లడుతూ నాగపూర్ నుండి జిల్లా కేంద్రం వరకు వచ్చి ఇక్కడి రైతులకు సేంద్రీయ వ్యవసాయం పైన శిక్షణ ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు చెప్పారు అలాగే వారితో సమన్వయం చేసుకున్న ఉద్యాన శాఖ మరియు శాఖ సీనియర్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా భవిష్యత్తు లో కూడా జిల్లా రైతులకు ఇంకా ఎన్నో శిక్షణ మరియు క్షేత్ర కార్యక్రమలు నిర్వహించి వారి అభివృద్ధికి తొడ్పడాలని ఉద్యాన శాఖ మరియు ఇతర అధికారులని కోరారు.చివరగా ముఖ్య అతిధి వెంకట్రామి రెడ్డి మాట్లడుతూ ఇంత మంచ శిక్షణ కార్యక్రమంకు నిజమాబాద్ జిల్లా వేదిక కావడం చాలా సంతోష కారమని అన్నారు అది విధంగా శిక్షణ తీసుకున్న రైతులు తప్పకుండా మెల్లిమెల్లిగా అయినా సేంద్రియ మరియు సహజ వ్యవసాయ పద్ధతిని అవలంభించుకోవాలని ఆకాంక్షించారు అలగే త్వరలో ఏర్పాటు అయ్యే నిజామాబాద్ జిల్లా ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్ లో రైతులు వారంత వారిగా అసక్తి చూపించి సభ్యత్వం తీసుకొని అంచెలచెలుగా ఆ %ఖీూ% ని అభివృద్ధి చేసి నిజామాబాద్ జిల్లా రైతులను ఆరోగ్యంగా మరిదు అర్థికంగా అభివృద్ధి పరచాలని తెలిపారు. ఈ కార్యకమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాస్ ఉద్యాన శాఖ అధికారులు సాయిబాబా, నర్సయ్య, రోహిత్, వినాయక్ జిల్లా లోని వివిధ %ఖీూ% డైరక్టర్లు, జిల్లా రైతులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ప్రభుత్వ సలహాదారు

## పేద ప్రజలకు అండ కాంగ్రెస్ పార్టీ

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన మధుసూదన్ రెడ్డి కి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) 2 లక్షల రూపాయలు చెక్కులు లబ్దిదారునికి కామారెడ్డి లోని ఆయన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోనీ బిక్నూర్ మండలం రామేశ్వరం పల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి కి ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది. అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు కాంగ్రెస్ పార్టీ సహాయంగా, అండగా నియోజకవర్గ ప్రజల మంచినీ మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు త్వరలోనే అందిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అన్నారు. రుణమాఫీ చేసి చూపించాం, రైతు భరోసా అందిస్తున్నాం, మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నిరుద్యోగ యువతీ యువకులను కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజీ రెడ్డి, మధ్య చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి కిడ్నాప్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

## పగతో బాలుడిని హత్య చేసిన తల్లి కొడుకులు

## ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగరంలో మార్చి 27 న కిడ్నాప్ కు గురై తరువాత హత్య గావించబడ్డ బాలుడి కేసును పోలీసులు సాంకేతిక సామర్థ్యంలో ఛేదించినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఈమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహరాష్ట్ర లోని నాందేడ్ జిల్లా నయాబాదికి చెందిన కైలాష్ (14 నెలల) బాలుడు మార్చి 27న నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో తల్లి కమల బాయితో నిద్రించగా తెల్లవారే సరికి బాలుడు కనిపించకపోవడంతో బాధితుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే 28న ఉదయం నిజామాబాద్ నగరంలోని మూడవ టౌన్ పరిధిలోని ఉమెన్స్ కళాశాల మైదానం ప్రహరి పక్కన గుర్తు తెలియని బాలుడి అనుమానాస్పద మృతి కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులలో బాలుడి కిడ్నాప్, హత్య కేసును నమోదు చేసి ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి గాలించారు. సోమవారం మాలపల్లి మసీద్ వద్ద నాందేడ్ జిల్లా ధర్మబాద్ తాలుకా కేంద్రంలోని సరస్వతి నగర్ కు చెందిన తల్లీకొడుకులు బోస్లే మాలా బాయి, బొస్లే గోపాల్ లను అనుమానాస్పదంగా బిక్షాటన చేస్తుండగా అదుపులోకి తీసుకోవడంతో కేసు కొలిక్కివచ్చింది. మాలబాయి, కమల బాయిలు నగరంలో బిక్షాటన చేస్తుండగా ఇద్దరిలో చిన్నపిల్లలు ముగ్గురు ఉండటంలో బిక్షటాన ఎక్కువగా జరుగడంతో అసూయ పెంచుకున్నారు. అదే విధంగా మాలబాయి భర్తను కమల బాయి హత్య చేసిందని అనుమానంతో రైల్వే స్టేషన్ లో బాలుడు కైలాష్ ను ఎత్తుకెళ్లారు. నగరంలోని మూడవ టౌన్ ఏరియాలో బాలుడిని బండరాయితో మోది హత్య చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించారు.తల్లీకొడుకులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు సిపి తెలిపారు. ఈ కేసులో నిజామాబాద్ ఒకటవ టౌన్ ఎస్ హెచ్ రఘుపతి, ఎస్ఐ రాజేశ్వర్, కానిస్టేబుళ్లు గంగారాం,



రాంబాబు, రవి, అనుషలు టీం వర్క్ చేసి బాలుడి కిడ్నాప్ , హత్య కేసు ఛేదించినందుకు అభినందించారు.



# ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్

## పోచారం ఆగ్రో చైర్మన్

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 31.** ముస్లిం సోదరులందరికీ ఈద్ ముభారక్ రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు రంజాన్ పండగ సందర్భంగా బాన్సువాడ పట్టణ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండగ శు భాకాంక్షలు తెలిపిన పోచారం ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కార్యవర్గ సమావేశము

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా చైర్మన్ మహిపాల్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ మండలాల చైర్మన్ లను, జనరల్ సెక్రటరీలను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం ఎన్ హెచ్ ఆర్ సి సమావేశంలో ఎన్ హెచ్ ఆర్ సి విధి విధానాలు తెలుపుతూ ప్రజా సమస్యలపై అధికారుల వద్దకు చేరే విధంగా చూడాలని దొడ్డి దారిలో పనిచేస్తున్న అధికారులను ప్రశ్నించే విదంగా ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు పనిచేయాలని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు



సూచించారు. ఎన్ హెచ్ ఆర్ సి ని ప్రజల ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రజలకు ఉపయోగమైన పనులు చేయని మండల చైర్మన్ లను తీసి వేస్తూ వారి స్థానంలో నూతన చైర్మన్ లను నియమిస్తూ వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ వారికి నియక నియామక పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సందీప్, జనరల్ సెక్రెటరీ విజయభాస్కరరావు, నర్సింలు జాయింట్ సెక్రెటరీ రాజిరెడ్డి,కన్వీనర్ రవీందర్ రెడ్డి,మహిళా కన్వీనర్ తేజశ్రీ, మీడియా కన్వీనర్ నారాయణ, మండల చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఢిల్లీకి భారీగా తరలి వెళ్లిన గౌడులు

### జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** దేశవ్యాప్తంగా ఉన్న గౌడులను ఒక తాటిపైకి తెచ్చి వారందరి నోట పాపన్న మహారాజ్ చరిత్రను ప్రచారం చేయించే బృహత్తరమైన బాధ్యత మనందరిదని తెలియజేయడం కోసమే ఈ పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దినోత్సవం కార్యక్రమామని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. ఢిల్లీలో ఏప్రిల్ రెండవ తేదీన కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జరిగే కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నుండి భారీగా గౌడ సోదరులు తరలి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## నల్లపోచమ్మ ఆలయంలో జడ్జి ప్రత్యేక పూజలు

**నాగిరెడ్డిపేట్,మార్చి31(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల నల్ల పోచమ్మ ఆలయంను హుజురాబాద్ జడ్జి సాయి శ్రీ సోమవారం సందర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర ఉత్సవాలలో ఆలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జడ్జిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి,సభ్యులు వెంకట్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## మహమ్మద్ ఆలీ షబ్బీర్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థి సంఘాల నాయకులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్ లు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో ఉన్నత పదవిని పొందాలని,ప్రజల శ్రేయస్సు కోసం మరింతగా కృషి చేసే శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు.

### పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో

# ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి

### జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మిగిలిన జీవితాన్ని గడపాలనీ జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న పి. భూమయ్య ఎస్సై ని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించరు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో భూమయ్య దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల వేసి శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, కామారెడ్డి జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘవిద్రవశక్తులతో పోరాటంలో తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1989వ సంవత్సరంలో భూమయ్య పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి సోమవారం పదవి విరమణ పొందడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగిందన్నారు. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి రివార్డ్ లతో గౌరవించిందన్నారు. ఎస్సై . భూమయ్య గారిని చివరగా జిల్లా ఎస్పీ సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో యస్బి ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, భూమయ్య కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 31.** మాచారెడ్డి మండల కేంద్రం చుక్కాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అలాగే మహ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానంటూ అందరూ సన్న బియ్యం తినేలా అందరు సమానత్వంతో ఉండేలా చూసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిద్దె నవీన్ గౌడ్, ఇందూరు నరేష్ గౌడ్, నాగి నరసింహులు, కామటి రమేష్, పాత సురేష్, నవీన్, దశరథ్, శ్రీను, గణేష్, బాలరాజు సంపత్ దేవరాజు మదన్ మోహన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా నల్లపోచమ్మ అమ్మవారికి బోనాలు

### ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**నాగిరెడ్డిపేట్,మార్చి31(ప్రజాజ్యోతి):** పోతరాజుల విన్యాసాలు,యువకుల కేరింతలు,మహిళల పూనకాలు, బ్యాండ్‌మేళాల మధ్య నల్ల పోచమ్మ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నల్లపోచమ్మకు బోనాలు ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రత్యేక అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తీసుకువచ్చిన కళాకారులతో ప్రధాన వీధుల గుండా పోతరాజులు,కాళీమాత,అమ్మవారి అవతారలతో రాగా,గోపాల్ పెట్,చినూర్,బంజారా గ్రామాల



నుంచి మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాండింది మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయం చేరుకొని ప్రదక్షిణాలు చేసి ఒడిబియ్యంతో పాటు నైవైద్యాలు సమర్పించి నల్ల పోచమ్మ తల్లికి



మొక్కులు చెల్లించుకున్నారు. తమ గ్రామంలోని ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో, పాడి పశు వులతో సంతోషంగా ఉండాలని అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,వివిధ పార్టీల మండల నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 31** పెద్ద కొడపగల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఈద్గా వద్దకు వెల్లి ప్రార్థనలు జరిపారు. అనంతరం బందువులను,స్నేహితులను కలిసి ఆలయ్ బలయ్ తీసుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లప్పపటేల్ స్వగృహంనకు వెల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ స్నేహితులను తమ ఇళ్ళకు తీసుకెళ్ళి పండుగ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గోకన్ గంగాగౌడ్ ,మాజీ ఎంపిటిసి మొగులాగౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్మాయిల్ పటేల్, రసూల్ పటేల్ , యూసూఫ్ పటేల్ ,హాజి పటేల్,రియాజ్ పటేల్,జాఫర్ పటేల్,ఇలియాస్ పటేల్,సల్మాన్ పటేల్, షఫీ పటేల్ ,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ వికాస పథకానికి అర్హులు దరఖాస్తులు
# చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31. రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దేవేందర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ లాలూ నాయక్, తదితరులు పాల్గొన్నారు



# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

కామారెడ్డి (ప్రజాజ్యోతి) టౌన్ మార్చి 31. రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రపంచ శాంతిని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ రంజాన్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పోలీసులు చేశారు. ఈద్గా వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పీ చైతన్యలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. రంజాన్ పండుగ గత ముప్పై రోజులుగా ముస్లింలు కఠిన ఉపవాసాలు చేస్తారని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అధికారులకు, పోలీస్ యంత్రాంగాన్ని కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.





# శివారు రామిరెడ్డిపల్లిలో నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన సుభాష్ రెడ్డి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31. కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం రామిరెడ్డి పల్లి గ్రామంలో ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కాంగ్రెస్ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి తన సొంత నిధులు 5 లక్షల రూపాయలతో నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించి గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



# ఉగాది సందర్భంగా ఎడ్లబండ్లతో ఊరేగింపు

రాజంపేట మార్చి 31 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట గ్రామానికి చెందిన కురేలివారు తమ ఎడ్లబండ్లను సుందరంగా అలంకరించి ఊరేగింపుగా ప్రదర్శించారు. డప్పు చప్పుళ్ల మధ్య నిర్వహించిన ఈ ఎడ్లబండ్ల ఊరేగింపు స్థానికులను ఆకట్టుకుంది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అపురూప క్షణాలను ఆస్వాదించారు. ఉగాది పండుగ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ ప్రదర్శనలో ఎడ్లబండ్లు రకరకాల అలంకరణలతో అందంగా మెరిశాయి. ప్రదర్శన ప్రశాంతంగా సాగేందుకు స్థానిక పోలీసులు సమర్థంగా పర్యవేక్షణ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ఉత్సాహంగా ఉగాది వేడుకలు జరిగాయి.

# పంట నష్టంతో మనస్థాపం

## పొందుర్తి రైతు ఆత్మహత్య



రాజంపేట మార్చి 31 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలం పొందుర్తి గ్రామంలో పంట ఎండిపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై పుష్పరాజ్ అందించిన వివరాల ప్రకారం, పొందుర్తి గ్రామానికి చెందిన తిరుగుడు స్వామి (36) తనకున్న రెండు ఎకరాల పొలంలో నీటి ఎద్దడి కారణంగా పంట పూర్తిగా ఎండిపోవడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. అనుకున్న దిగుబడి రాకపోవడంతో ఆర్థికంగా కుదేలైన ఆయన సోమవారం ఉదయం ఇంటి ముందు హాలులో లుంగీతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో నీటి కొరత, పంట నష్టంతో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.



# రాజంపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

రాజంపేట మార్చి 31 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో సోమవారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ నిర్వహించి, శాంతి, సామరస్య సందేశాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ, రంజాన్ మాసం క్రమశిక్షణ, ధార్మికత కలయికగా నిలుస్తుందని, చెడు భావాలను, ద్వేషాన్ని రూపుమాపే పవిత్ర పండుగగా అభివర్ణించారు. "అల్లా చూపిన మార్గంలో నడవడం మన కర్తవ్యం. రంజాన్ మత సామరస్యానికి, సర్వ మానవ సమానత్వానికి ప్రతీక" అని వారు పేర్కొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని, మిఠాయిలు పంచుకున్నారు. ఈ వేడుకల్లో స్థానిక ముస్లిం సమాజ సభ్యులు భారీగా పాల్గొని, పండుగ వాతావరణాన్ని ఆనందంగా మార్చారు.

# యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గైని భారతి



సదాశివ నగర్ మార్చి 31 (ప్రజా జ్యోతి) సదాశివనగర్ మండలంలోని వివిధ గ్రామస్తులు నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన యువత దరఖాస్తు చేసుకుని, సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గైని భారతి కోరారు. సోమవారం ఆమె ఒక ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ప్రత్యేకంగా రాజీవ్ యువ వికాస్ పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలవుతున్నదని తెలిపారు. యువత, వారి కుటుంబ సభ్యులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఆరు సూచనలతో ఆర్థిక మద్దతు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వయం ఉపాధి పొందేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది యువతకు వేల కోట్ల రూపాయల సహాయంతో ఉపాధి అవకాశాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను అర్జీదారు డౌన్ లోడ్ చేసుకొని, దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను జత చేసి సంబంధిత మండల ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇట్టి అవకా శాన్ని మండలంలోని అర్హులైన నిరుద్యోగ యువతి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు.